


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

19 బుధవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## ఉత్తమ ఆర్డీవోగా అవార్డు పొందిన అశోక్ రెడ్డికు'ఆసరా' సంస్థ శుభాకాంక్షలు



**నల్లగొండ --ఆగస్టు 18 (సత్య నిష్ఠ):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యుల చేతుల మీదుగా "ఉత్తమ ఆర్డీవో" గా ప్రశంసా పత్రం అందుకున్న నల్గొండ ఆదాయ విభాగాధికారి శ్రీ వై. అశోక్ రెడ్డి (ఆర్డీవో) గారిని 'ఆసరా' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్, వట్టిమర్తి 8వ వార్డు మెంబర్ మేడి హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినం దనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడి హరికృష్ణ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో, పాలనా నిర్వహణలో నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నందుకే ఆర్డీవో కి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా వారు ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నతమైన గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గడగోజు ఎలాచారి,ఆసరా' స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మిక హక్కులకై పోరాడుదాం

**నల్లగొండ-ఆగస్టు 18 (సత్యనిష్ఠ)**

16వ శతాబ్దం నాటి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న స్ఫూర్తితో కలుగీత కార్మికుల హక్కుల రక్షణకై పోరాడుదామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతిని సుందరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండవర్గ ప్రజలను ఏకం చేసి రాజులు భూస్వాములకు, దోపిడికి వ్యతిరేకంగా ఎదురొడ్డి తెల్లోడి పాలన మీద తిరుగుబాటు ప్రకటించి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగ్గ విషయం. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదురించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన




ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్ధంలోనే గొంతెత్తి నినదించడమే కాదు..పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాం తాలూకాబెల్గాం గ్రామం 1650 ఆగస్టు 18న పుట్టిన పాపన్న... పాతికేండ్ల యవస్సులోనే విప్లవవీరునిగా మారాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని అభ్యుదయ భావాలతో రెబలిస్టిక్ అప్రోచ్తో ఉండేవాడని చరిత్ర చెబుతోంది. అట్టడుగువర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడు పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల పెండింగ్ ఎక్స్గ్రేషియా నిధులు విడుదల చేయాలని కల్లుగీత తో పాటు నీరా అనుబంధ వృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు నిధులు కేటాయింప చేయడం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య హాలియా అధ్యక్షులు నర్సింగ్ సైదులు, కార్యదర్శి కాట్నం పరమేష్ ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య ,పొడిశెట్టి వీరయ్య, తండు శివశంకర్, దేవరకొండ లింగమయ్య, గుండు శీను కట్నం నవీన్ కప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ఆరు నెలల జైలు శిక్ష



**కోదాడ – ఆగస్టు 18 (సత్యనిష్ట):** కోదాడ రూ.13 లక్షల చెక్ బౌన్స్ కేసులో నిందితురాలైన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుంకర (గోపతి) నాగేంద్రమ్మకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య మంగళవారం తీర్పు వెలువ రించారు. కేసు వివరాల ప్రకారం కోదాడ పట్టణానికి చెందిన వక్కవంతుల మట్టపల్లి రావు వద్ద నాగేంద్రమ్మ తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ. 13,000,000 అప్పుగా తీసుకున్నారు. అప్పు తీర్చే క్రమంలో చెక్ను ఇచ్చారు. ఆ చెక్ను బ్యాంకులో జమ చేయగా ఖాతాలో తగినంత నగదు లేక పోవడంతో తిరస్కరణకు గురైంది. బాధితుడు న్యాయవాది బెల్లంకొండ గోవర్ధన్ ద్వారా నోటీసు పంపినా స్పందన లేక పోవడంతో కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నాగేంద్రమ్మకు ఆరు నెలల జైలు శిక్ష విధించారు. బాకీ మొత్తాన్ని చెల్లించని పక్షంలో అదనంగా మరో నెల రోజులు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఫిర్యాదు దారుని తరఫున న్యాయవాది బెల్లంకొండ గోవర్ధన్ వాదనలు వినిపించారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో జూనియర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

**నల్లగొండ-ఆగస్టు 18( సత్య నిష్ట)**

నల్గొండ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో జూనియర్ లెక్చరర్ (తెలుగు, హిందీ), ఆర్ట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు, జీవిత వివరాల పత్రాలు (రెజ్యూమేలు) ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త శోభారాణి తెలిపారు.ఆగస్టు 20, 2026 (గురువారం) ఉదయం 10:00 గంటలకు నల్గొండలోని జి.వి. గూడెం సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఆమె పేర్కొన్నారు. అభ్యర్థులు తమ అసలు విద్యార్హత ధ్రువపత్రాలు, జీవిత వివరాల పత్రం (రెజ్యూమే)తో హాజరు కావాలని, అలాగే ప్రదర్శన తరగతి (డెమో క్లాస్) నిర్వహించనున్నందున ముందుగానే సిద్ధంగా రావాలని సూచించారు. ఈ ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా నల్గొండ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత తేదీ, సమయానికి హాజరు కావాలని జిల్లా సమన్వయకర్త శోభారాణి కోరారు.

## ఓయూలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

- **రాష్ట్రంలో బీసీ సీఎం ని సాధించడమే సర్వాయి పాపన్నకు అసలైన నివాళి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**




**హైదరాబాద్-ఆగస్టు 18 ( సత్య నిష్ట):** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోనీ ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ సుమారు 350 సంవత్సరాల క్రితమే సామాజిక అసమానతలు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజలను దోపిడీ చేస్తున్న ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సబ్బండ కులాలతో కలిసి పోరాడారని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ లందరూ పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండి తమ ఓట్లు తమ వారికి వేసుకుని రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేసుకున్నప్పుడే సర్దార్ సర్వాయి పాపన్నకు అసలైన నివాళి అని లింగం గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ పొన్నం ముత్యం, కొమ్మనబోయిన సైదులు,రవి కిరణ్, కాంపాటి వెంకట్, అంబేద్కర్,సంజయ్,చేర్యాల వంశీ రమేష్,శ్రవణ్, రవి, విగ్నేష్,రాజేష్, రఘు, శిరీష్, శ్రీకాంత్, శివ, రాంబాబు, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లి ఉపేందర్ కుమార్ యాదవ్ - అలేఖ్య పెళ్లిరోజు అన్నదానం



**నార్కెట్ పల్లి-ఆగస్టు 18( సత్య నిష్ఠ )**

నార్కెట్ పల్లి వాస్తవ్యులు గురుస్వామి బెల్లి వెంకటేశ్వర్లు - పద్మ గార్ల కుమారుడు కోడలు పెళ్లిరోజున నిరుపేదల, నిస్సహాయులకు బాటసారులకు 100మందికీ మనం స్వచ్ఛంద సంస్థలో 624 రోజున అన్నదానం చేయడం జరిగింది,బెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా కొడుకు పెళ్లిరోజున ఇంతమంది పేదల ఆకలి తీర్చేలా ఆశీర్వదించిన ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు ద్రైద నాగరాజు మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల పరిధి మరియు 40 గ్రామం లో పెద్ద గురువుగా భావించే బెల్లి వెంకటేశ్వర్లు గారు మా సంస్థ లో అన్నదానం చేపియటం మాకు చాల సంతోషంని ఇచ్చింది ఈ రోజు అన్నారు, వారి చేతిమిదిగా గుడిలో ఎన్నో అన్నదానంలు, మాలలు, గుడి నిర్మాణంలు చేపట్టి వాటి యోగక్షేమలు చూసుకుంటున్న వ్యక్తి బెల్లి వెంకటేశ్వర్లు గారు, వారు ఇలాగే ఇంకా ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టాలి అని, వారి కుటుంబం ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో 12వార్డ్ మెంబర్ బోయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్‌కి ఘన సన్మానం

**నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**కోదాడ - ఆగస్టు 18 (సత్యనిష్ఠ)** సూర్యాపేట జిల్లా స్థాయి ఉత్తమ తహసిల్దార్ అవార్డు పొందిన నడిగూడెం మండల తహసిల్దార్ ఎల్ మంగను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్, తన పాలకవర్గ సభ్యులతో కలసి మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం లో ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్య లను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసిల్దార్ ను కోరారు. ప్రజల మన్నలను పొంది భవిష్యత్తు లో మరిన్ని అవార్డులు స్వీకరించి ఉన్నత శిఖరా లకు చేరు కోవాలని, మండల అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించాలని కోరారు. సన్మానించిన వారిలో ఉప సర్పంచ్ ఎలగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్ ఉన్నారు.

## శాసన మండలిలో రూల్స్ కమిటీ ప్రాథమిక సమాచారం సమావేశం

- **హాజరైన చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్లగొండ-ఆగస్టు 18( సత్యనిష్ఠ)**

తెలంగాణ శాసన మండలిలోని కమిటీ హాల్‌లో రూల్స్ కమిటీ ప్రాథమిక సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు. అలాగే శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్, శ్రీపాల్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, కోటి రెడ్డి, బస్వరాజు సారయ్య, మల్కా కొమురయ్య, నెల్లికంటి సత్యం, శాసన మండలి సెక్రెటరీతో పాటు సంబంధిత అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ "చట్టసభల గౌరవాన్ని, ఔన్నత్యాన్ని కాపాడటంలో సభా నియమాలు అత్యంత కీలకమైనవి. సభా కార్యక్రమాలు క్రమబద్ధంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించేందుకు రూల్స్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుంది. కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సభా నియమాలను సమీక్షించాల్సిన అవసరం ఉంది. సభ్యులు ప్రజా సమస్యలను సభలో సమర్థవంతంగా ప్రస్తావించేందుకు, అర్థవంతమైన చర్చలు జరిగేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించేలా నిబంధనలు ఉండాలి. శాసన మండలి సమావేశాలు మరింత సమర్థవంతంగా, సజావుగా జరిగేలా సభ్యులందరి అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు, చేర్పులపై రూల్స్ కమిటీ సమగ్రంగా చర్చించాలి. సభా సంప్రదాయాలు, నియమ నిబంధనలను గౌరవిస్తూ తెలంగాణ శాసన మండలిని దేశంలోని ఇతర శాసన మండళ్లకు ఆదర్శంగా నిలిపేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూల్స్ కమిటీ సభ్యులు పలు అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు.

## అభయ అంజానేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ - ఆగస్టు 18 (సత్యనిష్ఠ):** కోదాడ పట్టణంలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 210 వ మంగళ వారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధ లతో నిర్వ హించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు వరగాని రామకృష్ణ, కళ్యాణి, పవన్, తూములూరి నరసింహా రావు, మాధవి, మహంకాళి సత్యనారాయ ణ మరియు నెలవారి దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు



అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు డి హనుమంత రావు, వి కృష్ణమూర్తి, సెక్రటరీ తిరుపతయ్య, శిరీష, బ్యాటరీ చారి ఉమా మహేశ్వర రావు, పెద్ది శేషు,ఆకుల పుల్లారావు, క్రాంతి, బిఎల్ఎన్ రెడ్డి, బి సత్యం, వి రామారావు, కె రవి కుమార్, డాక్టర్ శ్రీకాంత్, పీ శ్రీనివాసరావు, రామకృష్ణ, పవన్, సతీష్, రంగా, శ్రీను, ప్రకాష్, లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దశరథకి సన్మానము

- **సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్**

**కోదాడ - ఆగస్టు 18 (సత్యనిష్ఠ):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఈరోజు కోదాడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు గత కొన్ని సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ గా ప్రశంసా పురస్కారం అందుకున్న డాక్టర్ దశరథ గారిని అభినందించి సమావేశం ఏర్పాటు చేసి, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమ కారుడిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, ఉద్యమంలో పాల్గొని, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన



కార్యక్రమా లు నిర్వహించి వాటికి నాయ కత్వం వహించి ప్రధాన భూమిక పోషించా రని, నేడు కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ సూపరిండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, నిరుపేద రోగులకు వైద్య సేవలు అందిస్తూ, హాస్పటల్ సేవలను మెరుగు పరచడంలో ప్రత్యేక మైన శ్రద్ధ వహిస్తూ, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనపరచిన డాక్టర్ దశరథ్ సేవలను గుర్తించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పురస్కారం అందు కోవడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ, భవిష్యత్తు లో ఇంకా ఉన్నతమైన స్థాయిలో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకులు కుక్కడపు బాబు, ఉద్యమ కారుల ఫోరం చిలుకూరు మండల అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, అనంత గిరి మండల అధ్యక్షులు సైదులు నాయక్, జనార్ధన్ రావు, గోపాల్, పగిడిపర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాట ప్రజల హక్కుల పరిరక్షణకు గొంతుక కావాలి

**టీయుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ**



**హైదరాబాద్-ఆగస్టు18 ( సత్య నిష్ఠ):** పాట కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, అది సమాజాన్ని మేల్కొలపాలని, ప్రజల హక్కుల పరిరక్షణకు గొంతుక కావాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అన్నారు. "విశ్వజన కళామండలి" సాంస్కృతిక సంస్థకు యాభై యేండ్లు నిండిన సందర్భంలో, సెప్టెంబర్ లో జరిగే స్వర్ణోత్సవాల పోస్టర్ ను, ఇవ్వాళ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొని విరాహత్ అలీ ప్రసంగించారు. యాభై యేండ్ల క్రితం మాస్టార్జీ నెలకొల్పిన దళిత కళామండలి, నేడు విశ్వజన కళామండలిగా రూపాంతరం చెంది, దేశవ్యాప్తంగా విస్తరించడం హర్షనీయమన్నారు. మాస్టార్జీతో, ఈ సంస్థతో తనకు ముప్పై యేండ్ల బంధం ఉందని ఆయన తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల కష్టాలు, అవమానాలు, వివక్ష గురించి మాట్లాడటానికి అనేక ఆంక్షలు ఉన్న రోజుల్లో, మాస్టార్జీ పాటను ప్రజల గొంతుకగా మార్చి, పల్లె పల్లెనా సాంస్కృతిక ఉద్యమం చేసారని విరాహత్ అలీ గుర్తుచేసారు. విశ్వజన కళామండలి కేవలం ఒక కళా సంస్థ మాత్రమే కాదని, అది దళితుల ఆత్మగౌరవానికి వేదికగా, సామాజిక న్యాయానికి గొంతుకగా, అంబేద్కర్ ఆలోచనలకు ప్రచార వేదికగా, అణగారిన ప్రజల చైతన్యానికి ఒక సాంస్కృతిక ఉద్యమంగా తన కార్యకలాపాలను కొనసాగించిందని ఆయన కొనియాడారు.

**మాస్టార్జీ రచించిన "అందుకో దండాలు... బాబా అంబేద్కరా"** గీతం దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది, ప్రజల్లో ఎనలేని చైతన్యాన్ని కలిగించిందన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే, బుద్ధుడు, పెరియార్ వంటి సామాజిక సంస్కర్తల ఆలోచనలను కూడా విశ్వజన కళామండలి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. కారంచేడు నుంచి చుండూరు వరకు దళితులపై జరిగిన అనేక దాడులపై కళామండలి స్పందించి, బాధితుల బాధను, ఆవేదనను, ఆగ్రహాన్ని పాటగా మలచి సాంస్కృతిక పోరు నిర్వహించిచడం అభినందనీయమని విరాహత్ అలీ కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వజన కళామండలి వ్యవస్థాపకులు మాస్టార్జీ, స్వర్ణోత్సవాల కమిటీ చైర్మన్ జే.బి.రాజు, విశ్వజన కళామండలి గౌరవ సలహాదారులు తలకొక్కుల రాజు, బీసీ ఉద్యమ నాయకులు నారగోని వెంకటయ్య, దళిత ఉద్యమ నాయకులు నల్ల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## దేవరకొండలో విద్యార్థినిపై లైంగిక వేధింపులు

# లెక్చరర్కు దేహశుద్ధి



**దేవరకొండ --ఆగస్టు 18( సత్యనిష్ఠ)**
దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపాయి. తెలుగు లెక్చరర్ భాస్కర్ అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆగ్రహానికి గురైన విద్యార్థినులు, బంధువులు, సంఘాల నాయకులు లెక్చరర్కు దేహశుద్ధి చేశారు. ఘటనపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మునుగోటి రామకృష్ణ ,ఇటికాల అయ్యప్ప పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**కనీస వేతనం 26,000 నిర్ణయించాలి**

**నల్లగొండ-ఆగస్టు 18( సత్యనిష్ఠ):** మిషన్ భగీరథలో మంచినీరు సరఫరా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ శాశ్వత స్వరూపం కలిగిన పనులలో కాంట్రాక్టు విధానం ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మంచినీటి సరఫరా విభాగం శాశ్వతమైనది కాబట్టి కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని హెల్త్ కార్డులు ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకుండా గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తూ ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎలాంటి నష్టపరిహారం పొందలేక కుటుంబాలు అనాధలుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి రెండు సంవత్సరాలు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందాలు జరగాలని డిమాండ్ చేశారు ఏప్రిల్ నుండి వేతనాలు పెరగాల్సిన టైంలో ఇంతవరకు కాంట్రాక్టర్లు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమ్మెకు పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య యూనియన్ జిల్లా అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుడుతాల సైదులు, కోశాధికారి ఉయ్యాల మురళి, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, కిరణ్, సైదులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## బహుజన యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న పోరాట

# స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం:సీపీఎం



**నల్లగొండ-ఆగస్టు 18( సత్యనిష్ఠ):** బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి సందర్భంగా పట్టణంలోని 11వ డివిజన్ కతాల్ గూడెంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ భూస్వాములు సామంత రాజులపై తిరుగుబాటు జెండా ఎగురవేసి సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప వీరుడు అని కొనియాడారు వారి పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ 11వ డివిజన్ శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య మారయ్య అంజయ్య కేశయ్య తదితరులు పాల్గొన్నారు.